క్లుప్తంగా

యువత సమాజ హితం కోరాలి



దేవరుప్పుల: యువత సమాజ హితం కోరే దిశలో పయనిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావును కామారెడ్డిగూడెం అభ్యుదయ యువత కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంతోపాటు పరిపాలన దక్షత కోసం పాటుపడిన మహనీయుల స్ఫూర్తి భావితరాలకు అందించేలా ఊరూరా చిహ్నాల ఏర్పాటుకు తనవంతు సహకారాలు అందిస్తానన్నారు. బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, యువచైతన్య అసోసియేషన్ ప్రధానకార్యదర్శి గుండె రమేష్, ఉపాధ్యక్షుడు చింత ఉపేందర్, గాదరి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి చింత పరుశరాములు, యాకస్వామి, చింత.శేఖర్, నరేందర్, మామిడి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు

బచ్చన్నపేట: యువత క్రీడలతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. కేసిరెడ్డిపల్లి యువతకు క్రికెట్ కిట్‌ను మంగళవారం ఆయన అందజేసి మాట్లాడారు. యువత విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించి దేశానికి పేరుతేవాలని కోరారు.

విరాళం



నర్మెట: మండలంలోని గండిరామారంలో తలపెట్టిన దుర్గమ్మగుడి నిర్మాణానికి పలువురు భక్తులు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ రూ.10 వేలు, బీజేపీ రాష్ట్ర నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డి సమకూర్చిన రూ. 20 వేలను పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు నిర్మాణ కమిటీకి బుధవారం అదజేశారు. బీజేపీ జిల్లా నాయకులు సాక్కం అనిల్ కుమార్, ప్రయాగ నాగభూషణ శర్మ, పినింటి శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ మహేందర్‌రెడ్డి, చలం శంకర్, కొత్ర నరేష్, చెవుల రాజు, సిద్దులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత



తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లిలోని రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రం నుంచి జనగామ వెళ్లే రహదారిపై ఉన్న ప్రమాదకరగుంతలను మంగళవారం పూడ్చివేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు మాట్లాడుతూ పెద్ద చెరువు మత్తడి నుంచి అక్కరాజుపల్లి క్రాస్‌రోడ్ వరకు రహదారిపై భారీ గుంతలను మొరంతో పూడ్చివేయడం జరిగిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని వాహనదారుల పడుతున్న ఇబ్బందులను గుర్తించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. అధ్యక్షుడు అంకం రాజు, ఉపాధ్యక్షుడు అనూప్, అక్తర్, రాకేష్, రాజు గౌడ్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించండి

చిల్పూర్: సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ మంగళవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరగా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. రాజ్‌మహ్మద్, సునయ్, క్రాంతి ఉన్నారు.

బీరప్పగుడి వద్ద అసాంఘిక కార్యకలాపాలు



లింగాలఘణపురం: మండల కేంద్రంలోని బీరప్పగుడి ఎదుట కళావేదిక వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించడమే కాకుండా ఆలయానికి ఉన్న విద్యుత్ లైట్లను ధ్వంసం చేశారు. కురుమల కులదైవమైన బీరప్ప గుడి వద్ద ఇలాంటి అసాంఘిక కార్యకార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కురుమ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు కోరుతున్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు



జనగామ: స్వామివారి పల్లకీ సేవ



జనగామ: ధ్వజారోహణ పూజ



కొడకండ్ల: సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

జనగామ: పట్టణంలోని శ్రీ భూనీళా చెన్నకేశవ స్వామి అధ్యయనోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ధ్వజారోహణ, గరుడముద్ర, భేరి పూజ, దేవతా ఆహ్వానం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రేపు(గురువారం) నిర్వహించే శ్రీవారి కల్యాణ మహోత్సవ వేడుకల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి ఆశీస్సులు తీసుకుని తీర్థప్రసాదం స్వీకరించారు.

కనుల పండువగా సీతారాముల కల్యాణం

కొడకండ్ల: మండలంలోని లక్ష్మక్కపల్లి, పెద్దబాయి తండా శివారులోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సీతారాముల కల్యాణం కనుల పండువగా జరిగింది. ఆలయంలో నిర్వహిస్తున్న అధ్యయనోత్సవ భక్తోత్సవాల్లో భాగంగా ఉదయం విశ్వశాంతి హోమం పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం వేదపండితులు సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఆలయ చైర్మన్ పుస్కూరి మోహన్‌రావు దంపతులతో పాటు కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల తదితర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామ అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని ఎంపీఓ, శివునిపల్లి ప్రత్యేక అధికారి ఎన్.సుధీర్ అన్నారు. మండలంలోని శివునిపల్లి పంచాయతీ కార్యాలయంలో ఈఓ కుర్ర చిరంజీవి అధ్యక్షతన మంగళవారం గ్రామసభను నిర్వహించారు. గ్రామ సభలో జీపీడీపీ 2023–24 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్ తయారు చేయడం, సీసీ రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్య నివారణకు దోమల మందు ఫాగింగ్, సైడ్ కాల్వల శుభ్రం చేయడం, కుక్కల బెడద నివారణకు తీసుకోవాలిసిన చర్యలపై చర్చించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామంలో చేపట్టే అభివృదిధ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. వార్డు సభ్యుడు బూర్ల విష్ణు పాల్గొన్నారు.

కేపీఆర్‌కు విశిష్ట పురస్కార్



అవార్డు అందుకుంటున్న ప్రభాకర్‌రెడ్డి

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన దివంగత మాజీ ఎమ్మెల్యే కుందూరు మధుసూదన్‌రెడ్డి పెద్ద కుమారుడు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి వైద్యరంగంలో విశేష సేవలందిస్తూ విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు. పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో జరిగిన ఐఆర్‌ఐఏ 75వ వార్షిక సమావేశంలో జాతీయ ఐఆర్‌ఐఏ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్–2023 అవార్డును ప్రభాకర్‌రెడ్డి స్వీకరించారు. రేడియాలజీ విభాగంలో విశేష సేవలందిస్తూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఆయన పదవులు నిర్వహించి అవార్డు అందుకోవడం పట్ల ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఆర్.వెంకటరమణ, డాక్టర్ పి.కృష్ణమోహన్‌లు హర్షం వెలిబుచ్చారు.

గిరిజన హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలి



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న సురేష్

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని ధర్మకంచ గిరిజన బాలుర హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అజ్మీరా సురేష్‌నాయక్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్లు, లైట్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారులు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు తేజావత్ గణేష్, భరత్, శ్రీకాంత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక



మాట్లాడుతున్న వీరస్వామి

జనగామ రూరల్: జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీని మంగళవారం పట్టణంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఇ.జగ్గారెడ్డి, ఉపాధ్యక్షుడుగా డి.ధర్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బి.శంకరయ్య, కార్యదర్శులుగా నర్సింహారెడ్డి, ప్రసాద్, అంజయ్య, కోశాధికారిగా డి.నర్సింహారెడ్డి సలహాదారులుగా రాంరెడ్డి, పద్మారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వీరస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలోని పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

జేఈఈ ఫలితాల్లో ఏబీవీ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

జనగామ: పట్టణంలోని ఏబీవీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ–2023 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాల విద్యార్థి బి.జసాకేత్‌కుమార్ (94.05 పర్సెంటైల్), ఆనం ఉర్వ (83.5 పర్సెంటైల్), టి.కార్తీక్ (85.01), కె.మధులిక(80.94)తో ప్రభంజనం సృష్టించారు. కాగా, వివిధ కేటగిరీల్లో 54 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ఆవరణలో డీన్ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ కనకరాజు ఆధ్వర్యంలో ప్రతిభను చాటిన విద్యార్థులను అభినందించారు. యాజమాన్యం ఆధ్వర్యాన పటిష్టమైన ప్రణాళిక, ఉత్తమ బోధనతోనే ఇంతటి ఘనత సాధ్యమైందని వారు అన్నారు. మారుమూల ప్రాంతాల విద్యార్థుల ఉన్నతి కోసం ఏబీవీ శ్రమిస్తుందన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కళింగరాజు

జనగామ రూరల్: విద్యార్థులు చదువులోనే కాకుండా శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని ఎంపీపీ కళింగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని శామీర్‌పేట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని, చదువుతోపాటు క్రీడలు, వివిధ కళారంగాల్లో రాణించాలని అన్నారు. సర్పంచ్ స్వరూప, పాఠశాల చైర్మన్ అశ్విని, ప్రధానోపాధ్యాయులు సుధీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సత్కారం

తమిళనాడులో ఆసియా వేదిక్ కల్చర్ ఆధ్వర్యాన ఇటీవల జనగామ మండలం మరిగడికి చెందిన ఎడ్ల శ్రీనివాస్ లీగల్‌సెల్‌లో డాక్టరేట్ అందుకున్నారు. కాగా, శ్రీనివాస్‌ను మంగళవారం ఎంపీపీ మేకల కళింగరాజు సన్మానించి అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



జనగామ రూరల్: కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌ను మంగళవారం ఎక్సైజ్ డీపీఈఓ కృష్ణప్రియ ఆవిష్కరించారు. ఎక్సైజ్ సీఐ ప్రభావతి, ఎస్సైలు రాధిక, జనార్దన్, ఏఈఎస్ ప్రవీణ్, కేజీకేఎస్ రాష్ట్ర నాయకుడు బాల్నె వెంకటమల్లయ్య, శంకరయ్య, సందీప్ పాల్గొన్నారు.

కేసు నమోదు

దేవరుప్పుల: కన్న తండ్రి అకాల మృతితో మనోవేదనకు గురైన కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.రమేష్‌నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో నివాసం ఉంటున్న కొడకండ్ల మండలం నర్సింగాపురానికి చెందిన దండెంపల్లి సుజాత కొడుకు అభినయ్(15) గత రెండు రోజులుగా తండ్రి ఆనంద్ మృతిని జీర్ణించుకోలేక పోతున్నట్లు తరచూ పలువురితో చెప్పేవాడు. ఇదే క్రమంలో సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



గౌడలతో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

చిల్పూరు: రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్న పెండ్యాలలో మూడు రోజులుగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఉదయం ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్మన్ వేర్వేరుగా హాజరై అమ్మవారికి పూజలు చేశారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ ఉమసమ్మయ్య, యాదగిరి, దామోదర్, సాంబయ్య, వెంకటేశ్వర్లు, రాజు, మోహన్, రామనారాయణ, క్రాంతికుమార్, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ‘కంటివెలుగు’



కంటి పరీక్ష చేస్తున్న డాక్టర్

దేవరుప్పుల: మండల కేంద్రంతోపాటు ధర్మాపురంలో కంటివెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాటికి శిబిరాల్లో 4,000 మందికి వైద్యపరీక్షలు చేసి 700 మందికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. కంటిచూపు తీవ్రత ఉన్న మరో 300 మందికి అద్దాల ఆర్డర్ పెట్టారు. వైద్యులు యేల అనిల్‌కుమార్, మనోజ్, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ, పంచాయతీ సిబ్బంది తమ సేవలు అందిస్తున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

లింగాలఘణపురం: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే రాజయ్య రూ.2.80 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నెల్లుట్లలో రూ.30లక్షలతో సీసీ రోడ్లు, కిష్టగూడెంలో రూ.10 లక్షలు, చీటూరులో రూ.15 లక్షలు, వడిచర్లలో రూ.15 లక్షలు, రాంచంద్రగూడెంలో రూ.1.80 కోట్లతో గ్రామానికి బీటీ రోడ్డు, రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా జీడికల్ ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గణపతి, నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ నాగేందర్, దిశ జిల్లా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, వడిచర్ల సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ మంగమ్మతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



లింగాలఘణపురం: వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్

రఘునాథపల్లి: గ్రామాల్లో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఊతెపు ఉమ అన్నారు. మండలంలోని మండలగూడెంలో మంగళవారం పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స, దూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలు వేయించాలని సూచించారు. శిబిరం ద్వారా 125 పశువులకు చికిత్స అందించడం జరిగిందని ఖిలాషాపూర్ పశువైద్యాధికారి దీపక్‌కుమార్ తెలిపారు. ఉప సర్పంచ్ వేణుకుమార్, గ్రామ విజయ డెయిరీ చైర్మన్ సుదర్శన్, డాక్టర్ అశోక్‌రెడ్డి, కుమార్, యాకన్న, సిద్దేశ్వర్, కుమార్, నర్సింగం పాల్గొన్నారు.

లేగ దూడలకు వ్యాక్సినేషన్

లింగాలఘణపురం: మండలంలోని గుమ్మడవెల్లిలో మంగళవారం లేగదూడలకు గర్భకోశ వ్యాధుల నివారణకు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ అనిత పర్యవేక్షణలో బ్రూసెల్లోసిస్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. కార్యక్రమంలో 13 లేగదూడలకు వ్యాక్సిన్ వేశారు. భవిష్యత్‌లో దూడలకు ఎలాంటి గర్భస్రావం జరుగదని, దీంతో పాడి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని డాక్టర్ అనిత అన్నారు. సర్పంచ్ శ్రీపాల్‌రెడ్డి, పాలకేంద్రం చైర్మన్ తిరుపతి, ఎల్ఎస్ఏ సరస్వతి, బీఏ అనిల్‌కుమార్, గోపాలమిత్ర నాగరాజు, పశుమిత్ర శ్రావణి ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించండి



నర్మెట: సమావేశంలో మాట్లాడుతున్న బేజాడి బీరప్ప



రఘునాథపల్లి: ఇన్‌చార్జ్‌లను నియమిస్తున్న మాదాసు వెంకటేష్

నర్మెట: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, నియోజక వర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అధ్యక్షతన మంగళవారం వినాయక గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 10 నుంచి 25 వరకు నిర్వహించనున్న శక్తి కేంద్రాల సమావేశాలను ప్రతీ కార్యకర్త చాలెంజ్‌గా తీసుకుని ప్రతీ బూత్ నుంచి 200 మందిని తరలించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పక్కదారి పట్టిస్తూ రాష్ట్ర పథకాలుగా చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి, నాయకులకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సాక్కం అనిల్, రామకోటి, అఫ్జల్, నవీన్, రాజు, ప్రయాగ నాగభూషణ శర్మ, శ్రీనివాస్‌రెడ్డి, చలం, జంగిటి నాగేశ్వర్, గోపాలా చారితోపాటు తదితరులు పాల్గొన్నారు.



జనగామ రూరల్: మాట్లాడుతున్న శ్రీనివాస్

జయప్రదం చేయాలి

రఘునాథపల్లి: పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ప్రజా గోస.. బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్రాల్లో నిర్వహించే బహిరంగ సభలను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రాల వారీగా 11,000 శక్తి కేంద్రాల్లో నిర్వహించే బహిరంగ సభల్లో భాగంగా మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రాల మీటింగ్ కోసం ఇన్‌చార్జ్‌లను ప్రకటించారు. మండల అధ్యక్షుడు వెంకటేష్, రాజు, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి..

జనగామ రూరల్: బీజేపీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దపహాడ్‌లో మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలు ఏ సమయంలో వచ్చినా కార్యకర్తలు అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని అన్నారు. మండల అధ్యక్షుడు తిరుపతి, రమేష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కొడకండ్ల: రామోజీని ఓదారుస్తున్న మంత్రి ఎర్రబెల్లి



రఘునాథపల్లి: జగదీశ్ చందర్‌రెడ్డిని పరామర్శిస్తున్న కడియం

కొడకండ్ల: కొడకండ్ల మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ తండ్రి సత్తాజీ (93) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న సత్తాజీ గుండెపోటుతో రామవరంలోని స్వగృహంలో తుదిశ్వాస విడిచాడు. విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రాము, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఎంపీపీ జ్యోతి తదితరులు సత్తాజీ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు.

కాంగ్రెస్ నేత జగదీశ్ చందర్‌రెడ్డికి..

రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నేత లింగాల జగదీశ్ చందర్ రెడ్డికి మాతృవియోగం పొందగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. మంగళవారం ఫతేషాపూర్ శివారులోని జగదీశ్ చందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రానికి చేరుకొని మృతిచెందిన సుగుణాదేవి చిత్రపటానికి నివాళులర్పించారు. మృతురాలి కుమారులు జగదీష్ చందర్‌రెడ్డి తో పాటు సతీష్ చందర్ రెడ్డి, సుభాష్ చందర్ రెడ్డిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ జెడ్పీటీసీ, జనగామ జిల్లా రైతుబంధు సమితి సభ్యులు మారుజొడు రాంబాబు, లోనే శ్రావణ్, చెంచు రమేష్ రెడ్డి, గాజులపాటి వీరోజీ ఉన్నారు.

షాపల్లిలో..

జఫర్‌గఢ్: షాపల్లికి చెందిన గిరిధర్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కరుణాకర్‌రావు, వెంకన్న, సారంగపాణి ఉన్నారు.